## ఓబీసీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా బసవరాజుగౌడ్


నియామకపత్రం అందుకుంటున్న దృశ్యం

ఘట్‌కేసర్, అక్టోబర్ 8, ప్రభాతవార్త: బిజెపి రాష్ట్ర ఓబీసీ మోర్చ కార్యవర్గసభ్యులుగా బసవరాజుగౌడ్ నియమితుల య్యారు. ఈమేరకు రాష్ట్ర ఓబీసీమోర్చ అధ్యక్షులు ఆలె భా స్కర్‌రాజ్ ఆయనను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఓబీసీ మోర్చ జాతీయ అధ్యక్షులు-రాజ్యసభసభ్యులు కోవ లక్ష్మణ్ చేతుల మీదుగా బసవరాజుగౌడ్ నియామకపత్ర ం అందుకున్నారు. ఘట్‌కేసర్ మండలానికి చెందిన బసవ రా జుగౌడ్ బిజెపిలో చురుకుగా పనిచేసుత ఒడటంతో రాష్ట్రకా ర్యవర్గంలో స్థానం కల్పించినట్లు తెలిపారు. తన నియమిం చడానికి సహకరించిన రాష్ట్ర పార్టీ మాజీ ఉపాధ్యక్షులు కొం పల్లి మోహన్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు విక్రమ్‌రెడ్డి, ఎంపిపి సుదర్శన్‌రెడ్డి, ఓబీసీ మోర్చ జిల్లా అధ్యక్షులు గొంగళ్ల మహేశ్, మండలశాఖ అధ్యక్షులు ప్రవీణ్‌రావుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
# వార్త

## ప్రతి ఒక్కరూ దేశ భక్తిని కలిగి ఉండాలి
### బిజెపి జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహ్మారెడ్డి

మహేశ్వరం, అక్టోబర్ 8 ప్రభాతవార్త : ప్రతి ఒక్కరూ దేశ భక్తిని కలిగి ఉండాలని బిజెపి జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహ్మారెడ్డి అన్నారు. మహేశ్వరం మండల కేంద్రంలో మేరి మట్టి... మేరి దేశ్ కార్యక్రమాన్ని మహేశ్వరం బిజెపి మండల అధ్యక్షులు ఎస్. మాధవచారి ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం నరేంద్రమోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడు తూ...ప్రతి ఒక్కరికి దేశంపట్ల ప్రేమ ఉండాలన్నారు. ఢిల్లీలో అమరవీరుల స్మారక స్థూపం నిర్మాణం కోసం ప్రతి ఇంటి నుంచి మట్టిని సేకరిస్తున్నట్లు చప్పారు. పార్టీలు, రాజకీయాలకతీతంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలన్నారు. క్రిష్ణనది నీటివాట 590 టిఎంసిలు ఉంటే రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్, ఆంధ్ర ముఖ్యమంత్రి జగన్‌తో కుమ్మకై 257 టిఎంసిలకే ఒప్పంద చేసుకోని మళ్లీ కోర్టులో కేసు వేసి దక్షిణ తెలంగాణను ఎడారిగా మార్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహే శ్వరం మండలంలోని బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల సంక్షేమానికి పెద్దపీట వేసిన ఘనత సిఎం కెసిఆర్‌దే

### మంత్రి సబితాఇంద్రారెడ్డి
**గిరిజన తాండాలను గ్రామ పంచాయతీలుగా మార్పు**
**ప్రత్యేక నిధులు కేటాయించి తండాల అభివృద్ధి**
**గిరిజనులకు అన్ని రంగాల్లో 10 శాతం రిజర్వేషన్లు**


సార్లరావులపల్లిలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తున్న మంత్రి సబితారెడ్డి

కందుకూరు, అక్టోబర్ 8, ప్రభాతవార్త: గిరిజనుల సంక్షేమానికి పెద్దపీట వేసిన ఘనత కేసిఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ ప్రభు త్వానికే దక్కుతుందని రాష్ట్ర విద్యాశాఖ మాత్యులు పి సబితాఇం ద్రారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండల పరిదిలోని సార్లరావుల పల్లి గిరిజన తాండాలో రూ 20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని, రూ 30 లక్షల వ్యయంతో నిర్మించిన పంక్షన్‌హాల్‌ను, రూ 2.43 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించే సార్లరావుల పల్లి, పోచమ్మగడ్డతాండ, సార్లరావులపల్లి నుండి ఉట్లపల్లి రోడ్డు నిర్మానం పనులకు శంకు స్తాపనలు, ప్రారం బొత్సవాలు చేశారు. సార్లపల్లి గ్రామ మహిళామనులకు బతుకమ్మ చీరలను పంపినీ చేశారు. ఈ సందర్బంగా స్తానిక సర్పంచ్ రజితా ప్రవీన్‌నాక్ అధ్యక్షతన జరిగిన సభలో ప్రజలను ఉద్దేశించి మంత్రి సబితారెడ్డి మాట్లాడారు. గిరిజనులు స్వయంపాలన ఆత్మగౌరవంతో బ్రతకాలనే అశయంతో 10 శాతం రిజర్వేషన్‌లు ముఖ్య మంత్రి కేసి అర్ నాయకత్వంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుంద న్నారు. ప్రధాన గ్రామాలకు దూరంగా ఉండి సరైన సౌకర్యాలకు నోచుకోని గిరిజన తాండాలు స్వయం పాలనద్వారానే ప్రగతిసాధ్య మని గుర్తించిన కేసిఅర్ గిరిజనగ్రామాలను గ్రామపంచాయతీలుగా మార్చాడం జరిగిందన్నారు. అదేవిదంగా గిరిజన గ్రామాలకు ప్రత్యేక నిదులు కేటాయించడం తోపాటు ఎస్‌టి సబ్‌ప్లాన్‌నిదులద్వారా గ్రామ పంచాయతీల అబివృద్దికి తోడ్పాటు అందించడం జరుగుతుం దన్నారు. గ్రామాలలో మౌళిఖ సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తు పారిశుద్య పరిరక్షణలో భూగర్బ డ్రైనేజీలు సిసిరోడ్లు పల్లె ప్రకృతి వనాల ఏర్పాటు వంటి కార్యక్రమాలతోపాటు మహిళామ నులు తీగునీటికోసం ఇబ్బందులు పడకుండా ప్రతి ఇంటికి స్వచ్ఛ మైన కులాయిాల ద్వారా నేరుగా ప్రతి ఇంటికి నీరు అందించడం జరుగుతుందన్నారు. గిరిజనులు అత్మగౌరవంతో జీవించడానికి హైద్రాబాద్‌లోని బంజారాహిల్స్‌లో బంజారాభవనాన్ని నిర్మించడం జరిగిందని అన్ని వర్గాల ప్రజలు అత్మగౌరవంతో జీవించాలని అన్ని వర్గాల ప్రజలకు ప్రత్యేక స్తలాలను కేటాయించి వారికి పక్కా భవనాలను నిర్మించడం జరుగుతుందన్నారు. కేసిఅర్ నాయక త్వంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ది సంక్షేమాలను సమపాళ్ళలో చూస్తు ముందుకు సాగడం జరుగుతుందన్నారు. అనాటి పాలనకు నేడు కేసిఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ పార్టీ పాలనకు మద్య తేడాను గుర్తించాలని కేసిఅర్ పాలనలో వ్యవసాయ రంగానికి 24 గంటల ఉచిత విద్యుత్ పరిశ్రమలకు నిరంతరా యంగా విద్యుత్ సరఫరా అందిస్తుంటే కాంగ్రేస్ పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి వ్యవసాయానికి మూడుగంటలు సరిపోతుందని అంటు న్నారని 24 గంటల కరంటు ఇచ్చే కేసిఅర్ పాలన కావాలో 3 గంటల కరంటు ఇచ్చే కాంగ్రేస్ పాలన కావాలో ప్రజలు నర్ణయించా న్నారు. కాంగ్రేస్ పాలనలో రూ 200 అసరా పింఛన్ ఇచ్చే వారని నేడు కేసిఆర్ పాలనలో రూ 2000 వేల రూపాయలు ఇస్తున్నారని, పేదింటిలో అడపిల్ల పెళ్లి భారం కారాదని కేసిఅర్ కళ్యాణలక్ష్మీ, శాధి ముబారక్ పథకాలకింద రూ 1,00,016, లక్షా పదహారు రూపాల యు ఇస్తున్నారని, రైతులకు రైతుబందు, రైతుభీమా ఇస్తున్నారని, ఇలా అనేక పథకాలను అమలు చేస్తుంటే విపక్షాలకు కనిపించడం లేదని విమర్శించారు. విపక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్రాలలో ప్రజలకు సంక్షేమ పథకాలను అందించడం లేనివారు ఎన్నికలలో ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తు అవిచేస్తాం ఇవిచేస్తాం అని ప్రగల్బాలు పల్కుతున్నారని ముందు వారు పాలిస్తున్న రాష్ట్రాలలో అపథకాలను ప్రజలకు అందించి ఇక్కడ మాట్లాడితే బాగుంటుందని గుర్తుచేశారు. విపక్షాలు వల్లించే అబద్దపు మాటలు కావాలో అభివృద్ధి సంక్షేమాన్ని అందించే కేసిఆర్ నాయత్వంలోని పాలన కావాలో ప్రజలు తెలుసుకోవాలన్నారు. బతుకమ్మ చీరల పంపినీపైన విపక్షాలు రాద్దాంతం చేయడం విడ్డూరంగా ఉన్నదని అమ్మ పెట్టదు అడుక్కు తిననివ్వదు అన్నచందంగా విపక్షాలు వ్యవహరిస్తున్నాయని అకలి చావులతో అలమటించే నేతన్నలను అదుకోవడానికి వనివసతి కల్పిస్తు బట్టలను నేయడం జరుగుతుందని అ బట్టలను పేదలకు అదించడం జరుగుతుందన్నారు. బతుకమ్మ చీరల విలువ చూడవద్దని పుట్టింటికి వెలితే తల్లిగారినుండి వచ్చే బట్టలను చూసి ఎంత అనంద పడతామో ప్రజలకు కేసిఅర్ ప్రభుత్వం ఒక కుటుం బానికి పుట్టింటి కానుకగా బతుకమ్మ చీరలను అందిస్తుందని అదేవి దంగా చేనేత కుటుంబాలకు అండగా నిలుస్తుందని గుర్తు చేశారు. మాట్లాడడం తేలికని మాట్లాడిన మాటలను అమలు చేయడం చాలా కష్టమన్నారు. ప్రజలు ఇచ్చిన అవకాశంతో అలుపెరుగని సేవలు చేస్తు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి అభివృద్ధిలో ఈ ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపు తేవడం జరిగిందని మల్లి ప్రజలు అవకాశం కల్పిస్తే ప్రజల రుణం తీర్చుకోవడానికి అలుపెరుగని సేవలు అందిస్తానని జరుగబోయే ఎన్నికలలో బిఆర్ఎస్ ప్రభుత్వా నికి అండగా నిలవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం లో జెడ్పిటిసి బొక్క జంగారెడ్డి, మహేశ్వరం మార్కెట్ కమిటీ చేర్మెన్ ఎస్ సురేందర్‌రెడ్డి, పిఎసిఎస్ చేర్మెన్ డి చంద్రశేఖర్, మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు జి శమంతప్రభాకర్‌రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు ఎం జయేందర్, నాయకులు చిర్ర సాయిలు, సామయ్య, శివకుమార్, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు ఎస్ రాజశేఖర్‌రెడ్డి, ఎంపిటిసి కాకి రాములు, అయా గ్రామాల సర్పంచ్‌లు సరళమ్మ పాండు, మంద సాయిలు, మేఘనాద్‌రెడ్డి, బాబురెడ్డి, యాదగిరి, పాండు, నర్సింహ్మా, దామోదర్‌రెడ్డి, మందసాయిలు, నాయకులు కాకి ధశరథ, విఘ్నేశ్వర్‌రెడ్డి, కార్తీక్, ప్రశాంత్, అనంద్, దామోదర్‌రెడ్డి, తోపాటు అయా గ్రామాల నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.


పాతరహదారిపై పిల్లర్లకు గుంతలు తవ్వకాలు చేస్తున్న దృశ్యం

## ఘట్‌కేసర్‌లో ఆర్‌ఓబీ నిర్మాణ పనులు వేగవంతం
### రైల్వేగేటు వద్ద ట్రాఫిక్ మళ్లింపు

ఘట్‌కేసర్, అక్టోబర్ 8, ప్రభాతవార్త: ఘట్‌కేసర్‌లో నిర్మిస్తున్న ఆర్‌ఓబీ పనులను అధికారులు వేగ వంతం చేశారు. పాతరహదారిపై పిల్లరు గుంతలు తీసేందుకు జేసీబితో పనులు చేపట్టారు. ఈమే రకు ఘట్‌కేసర్‌లో రైల్వేవంతెన రెండోస్లాబు నిర్మాణ పనులను మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్, వైఎస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డిలు ప్రారంభించారు. మంత్రి మల్లారెడ్డి సహ కారంతో వంతెన పనులు వేగవంతం చేశారని గురుకుల్ వైపు పిల్లర్లు పూర్తయ్యాయని శ్లాబు పనులు చేపట్టారని గేటుకు ఇవతల పాతజాతీయరహదారిపై కూడా వంతెన పనులు చేసేందుకు అధికారులు, కాంట్రాక్టర్ సత్తిరెడ్డికి సూచించగా పిల్లర్ల కోసం గుంతల తవ్వకాలు చేపట్టినట్లు తెలిపారు. ఆర్టీసీబ స్సులు, వాహనాలను ఇక్కడికి రాకుండా ట్రాఫిక్‌ను మళ్లించారు. రైల్వేగేటు సమస్యను తీర్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ప్రజలు, నిర్వాసితులు సహకరించాలని కోరారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ బిఆర్ఎస్ అధ్యక్షులు బండారి శ్రీనివాస్‌గౌడ్, కౌన్సిలర్లు బర్ల శశికళ దేవేందర్, కుతాడి రవీందర్, మాజీ వార్డుసభ్యులు సల్లూరి నర్సింగ్‌రావు, నాయకులు బర్ల హరిశంకర్, మెరుగు నరేశ్, విజయ్, రాందాస్. ఫయిమ్, సురేశ్, విజయ్, అస్లాం, జహంగార్, నిఖిల్‌లు పాల్గొన్నారు.

## అభివృద్ధియే లక్ష్యం.. సర్కారు నిరంతరం కృషి
### గనులు భూగర్భ వనరులశాఖ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి


వంతెనను ప్రారంభిస్తున్న మంత్రి మహేందర్‌రెడ్డి

వికారాబాద్, అక్టోబర్ 08, ప్రభాతవార్త: అభివృద్ధి యే లక్ష్యం బీఆర్ఎస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని గనులు భూగర్బ వనరులశాఖ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం వికారాబాద్ జిల్లా చేవెళ్ల నియోజకవర్గం నవాబ్‌పేట్ మండలంలో రూ.15.49 కోట్లతో పలు అభివృద్ధి పనులకు ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ తీగల అనితరెడ్డి, చేవెళ్ల కాలే యాదయ్య లతో కలిసి ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. నవాబుపేట్ మండ లంలో రూ.3.90 కోట్లతో, చించల్ పేట, రూ.5.84 కోట్ల వ్యయంతో ముబారక్ పూర్ నుండి గుబ్బడి పతేపూర్ వరకు మూసీ నదిపై భారీ వంతెనల ం మంత్రి ప్రారంభించారు. ముబారక్ పూర్ గ్రామంలో రూ.20 లక్షలతో నిర్మించిన ఎస్సీ,బిసి కమ్యూనిటీ భవనాలను మంత్రి ప్రారంభించారు. మూసి నదిపై 4.15రూ. కోట్లతో చేపట్టే చించల్ పేట్ నుండి పెండ్లిమడుగు వంతెనకు, కోటి రూపాలతో చేపట్టే చించల్ పేట్ నుండి పాతూర్ బిటి రోడ్డుకు శంకుస్థాపన, చించల్ పేట్ లో రూ.20 లక్షలతో నిర్మించే ఆరోగ్య ఉప కేంద్రం, రూ.20 లక్షలతో నిర్మించే ముబారక్ పూర్ గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ భవాని,జడ్పిటిసి జయమ్మ, పిఏసిఎస్ చైర్మ న్ పోలీస్ రామ్ రెడ్డి, పాపిరెడ్డి, ఏఎంసి చైర్మన్ ప్రశాంత్ గౌడ్, చించల్‌పేట్ సర్పంచ్ కాలే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


దమ్మాయిగూడ మున్సిపాలిటీలో సీసీ రోడ్డు పనులను పరిశీలిస్తున్న మంత్రి మల్లారెడ్డి

## కేసీఆర్ ప్రభుత్వం .. దేశానికే దిక్సూచి : మంత్రి మల్లారెడ్డి

కీసర, అక్టోబరు8, ప్రభాతవార్త: కేసీఆర్ ప్రభుత్వం దేశానికే దిక్సూచిలా మారిందని, ఇలాంటి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి రావాలని కోరుకుంటున్నట్లు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి తెలిపారు. ఆదివారం దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని భవానీ నగర్, ప్రగతి నగర్ కాలనీల్లో సీసీ రోడ్డు పనులను పరిశీలించడం జరిగింది. ఈ సందర్బంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో అహర్నిశలు శ్రమి స్తున్న సీఎం కేసీఆర్ చల్లగా ఉండి రాష్ట్ర ప్రజలకు మరిన్ని పథకాలు తీసుకువచ్చి వారికి సంక్షేమం అందించా లన్నారు. ఇప్పటికే అభివృద్ధి, సంక్షేమం జోడెడ్ల మాదిరిగా పరిగెత్తిస్తున్నారని తెలిపారు. మున్సిపాలిటీలలో సమస్యలను తీర్చడానికి కోట్ల రూపాయల నిధులను మంజూరు చేయడం జరిగిందన్నారు. అనతి కాలంలోనే తెలంగాణ రాష్ట్రంను దేశంలో అన్ని రంగాల్లో ముందుంచారని ఇది మన అదృష్టమన్నారు. రాష్ట్ర పాలన, అభివద్ధి కొత్త పుంతలు తొక్కాలని మంత్రి ఆశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్‌గౌడ్, వైస్ చైర్మన్ మాదిరెడ్డి నరేందర్‌రెడ్డి, కమీషనర్ రాజమల్లయ్య, కౌన్సిలర్లు నాగాయపల్లి సుజాత శ్రీనివాస్, కొత్త హేమలత శ్రీనివాస్‌గౌడ్, కొత్త సురేఖ భాస్కర్‌గౌడ్, మాదిరెడ్డి పావనిరెడ్డి, సంపనబోలు స్వప్న హరిగౌడ్, గురువెళ్లి వెంకటరమణ, పాండాల అనురాధ యదిగిరిగౌడ్, వసుపతి రమేష్‌గౌడ్, రామారం శ్రీహ రిగౌడ్, కో ఆప్షన్ సభ్యులు వహిదాబేగం, వడియాల రజిని, షేక్ షాదుల్లా, పట్టణ ప్రధాన కార్యదర్శి సంప నబోలు హరిగౌడ్, నాయకులు మోర నరహరిరెడ్డి, మహ్మద్ ఖాజామియా, సాయిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ,అభివృద్ధి పనులను చూసే బీఆర్ఎస్ పార్టీలో చేరికలు

కీసర, అక్టోబరు8, ప్రభాతవార్త: రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసే బీఆర్ఎస్ పార్టీలో కార్యకర్తలు చేరుతున్నారని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. ఆదివారం నాగారం మున్సిపాలిటీ పరిధిలోని రాంపల్లి గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో సుమారు 2 వేల మంది బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్బంగా మంత్రి మాట్లాడుతూ దేశ ప్రజలు కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ మరోసారి అధికారంలోకి వస్తుందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం, రాష్ట్ర మంత్రి చామకూర మల్లారెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై మంత్రి సమక్షంలో చేరామని, ప్రభుత్వ పథకాలన్నీ అలాగే మల్లారెడ్డి ట్రస్ట్ ద్వారా సేవలను ప్రజల్లోకి తీసుకెళ్లి రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో మంత్రి మల్లారెడ్డి గెలుపు కోసం ముందుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి, వైస్ చైర్మన్ బండారి మల్లేష్, కౌన్సిలర్లు మాదిరెడ్డి వెంకట్‌రెడ్డి, బిజ్జ శ్రీనివాస్ గౌడ్, గోక కళావతి యాదగిరి, ఎలిజాల నాగేష్ గౌడ్, మున్సిపల్ పట్టణ అధ్యక్షులు తేళ్ల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.


జిల్లా కలెక్టరేట్ వద్ద ఒంటి కాలుపై నిలబడి నిరసన తెలుపుతున్న కంప్యూటర్ ఆపరేటర్‌లు

## కంప్యూటర్ ఆపరేటర్‌లకు ఉద్యోగ భద్రత కల్పించాలి

కీసర, అక్టోబరు8, ప్రభాతవార్త: తెలంగాణ వ్యాప్తంగా గ్రామ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్‌లకు టెక్నికల్ వింగ్ ఉద్యోగ భద్రత కల్పించాలని, న్యాయమైన డిమాండ్‌ల సాధన కొరకు చేస్తున్న శాంతి యుత సమ్మె ఆదివారంతో 4వ రోజుకు చేరింది. జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద కంప్యూటర్ ఆపరే టర్‌లు వినూత్నంగా ఒంటి కాలుపై నిలబడి నిరసన తెలిపారు. అనంతరం పుష్పగుచ్చంతో ప్రభుత్వా నికి న్యాయమైన డిమాండ్‌లను విన్నవించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా డిపిఎం ఆరిఫ్, సిఓ నరేష్, కంప్యూటర్ ఆపరేటర్‌లు దశరథ, రాము, నాగరాజు, అభిలాష్‌రెడ్డి, పారిజాత, అరుణ, అపర్ణ, శాదర, చందు ప్రియ, శ్రీకాంత్, సురేష్, ప్రవీణ్, నాగరాజు, ప్రేమ్, విజయ్, భరత్, శ్రావణ్, సంతోష్, నాగరాజు, నరేందర్, తేజస్విని, రేణుక, భాగ్యలక్ష్మీ, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## పిసిసి నిర్ణయించిన అభ్యర్థి గెలుపునకే కృషి చేస్తాం
### -బ్లాక్ మేయిలింగ్ రాజకీయాలు మానుకోవాలి : మండల కాంగ్రెస్ నాయకులు

యాలాల అక్టోబరు 8, ప్రభాతవార్త : తాండూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా పిసిసి నిర్ణయించిన వ్యక్తికే తాము వెంటుండి సంపూర్ణ మద్దతు తెలిపి గెలిపించే దుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామని యాలాల మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఎ.భీమప్ప పేర్కొన్నారు. ఆదివారం ఆయన డిసిసి అధికార ప్రతినిధి రాజశేఖర్‌తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. కొంతమంది పార్టీ టికెట్ కెటాయింపు విషయంలో ఏకపక్ష ధోరణి అవలంభించడం పార్టీకి మంచిది కాదని వారు హితవు పలికారు. టిక్కెట్టు కెటాయింపులో పార్టీ శ్రేణుల, కార్యకర్తల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకో వాలని వారు సూచించారు. ఇష్టానుసారంగా తాము సూచించిన వ్యక్తికే టికెట్టు ఇవ్వాలని పట్టుబ ట్టడం మంచి పద్దతి కాదన్నారు. రమేష్ మహారాజు సరిగ్గా ఎన్నికల ముందు ఇలాంటి వ్యవహారాని తెర లేపి కిందిస్థాయి కార్యకర్తల నడ్డి వరువడం రివాజుగా మారిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో కూడా ఇవే విధంగా ప్రస్తుత ఎమ్మెల్యే రోహిత్ రెడ్డికి టిక్కెట్టు ఇప్పించడం జరిగిందన్నారు. యాలాల మండలంఓ కాంగ్రెస్ పార్టీ చాలా పటి ష్టంగా ఉందని వారు తెలిపారు. కానీ కొంతమంది నాయకుల స్వార్థరాజకీయాల కారణంగా పార్టీ బలహీనపడే అవకాశం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. తాండూరులో కాంగ్రెస్ పార్టీ భరీ మెజార్టీతో గెలుస్తుందన్న సందర్బంలో టిక్కెట్టు విషయంలో గందరగోల పరిస్థితులు తీపుకువచ్చి ఫలనా వ్యక్తికే టిక్కెట్టు ఇవ్వాలని తీర్మానించడం ఏమిటని వారు ప్రశ్నించారు. పార్టీని పటిష్టం చేయడంలో కృషి చేసిన వారిని పక్కన పెట్టి కొత్తవారికి పార్టీ భాధ్యతలు అప్పజెప్పడం పట్ల వారు మండిపడ్డారు. బ్లాక్‌మేయి ల్ విభజించే రాజకీయాలు చేయడం మానుకోవాలని వారు హితవు పలికారు. అధిష్టానం ఎవరికి టిక్కెట్టు ఇచ్చినా వారి గెలుపునకు తాము పనిచేయడానికి సిద్దంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమం లో నాగప్ప, మైనా, శ్రీనివాసచారి తదితరులు ఉన్నారు.

## సాఫ్ట్‌స్కిల్స్‌ఫర్ సక్సెస్ బుక్ మంత్రి ఆవిష్కరణ


సాఫ్ట్‌స్కిల్స్ బుక్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రులు హరీష్‌రావు, మల్లారెడ్డి, ఎమ్మెల్సీ రాజేశ్వర్‌రెడ్డి

ఘట్‌కేసర్, అక్టోబర్ 8, ప్రభాతవార్త: ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణలు డాక్టర్ మహిపతి శ్రీనివా స్‌రావు రచించిన 'సాఫ్ట్‌స్కిల్స్ ఫర్‌సక్సెస్' పుస్తకాన్ని రాష్ట్ర ఆర్థిక, వైద్యఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రా వు, కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డిలు ఆవిష్కరించారు. ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లోని అనురాగ్ విశ్వవిద్యాలయం నిమ్స్ ప్రారంభోత్సవంలో మంత్రులు, ఏయూ చైర్మన్-ఎమ్మెల్సీ డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డిల చేతుల మీదుగా బుక్‌ను ఆవిష్కరించారు. ప్రతిఒక్కరి జీవితంలో లక్ష్యసాధనకు బుక్ ఉపయోగపడుతుందని శ్రీనివాస్‌రావు తెలిపారు. వ్యక్తిగత నైపుణ్యతలు, సందర్భానుసారంగా తీసుకోవాల్సిన నిర్ణయాలు, అపజయాలను ఎదుర్కోవం ఎలా..?, ఒత్తిడిని జయించడం ఎలా ?, వ్యక్తిగత జీవితంతో పాటు ప్రొఫెషనల్ జీవితాన్ని సమపాలలో ముందుకు సాగడం వంటి అంశా లను క్లుప్తంగా వివరించినట్లు రచయిత మహిపతి తెలిపారు. బుక్‌రాయడానికి సహకరించిన ఎమ్మెల్సీ పల్లా, సీఈఓ నీలిమ, వీసీ రామచంద్రం, రిజిస్ట్రార్ బాలాజీ, సమీన్‌పాతిమాలకు ఆయన ధన్యవా దాలు తెలియజేశారు.

## ఘట్‌కేసర్‌లో ఉత్సాహంగా శౌర్యజాగరణయాత్ర

ఘట్‌కేసర్, అక్టోబర్ 8, ప్రభాతవార్త: శౌర్యదివస్ సందర్భంగా ఘట్‌కేసర్ మండలంలో ఆదివారం శౌర్యజాగరణ యాత్ర ఉత్సాహంగా జరిగింది. ఘట్‌కేసర్ మున్సిపల్ చందుపట్లగూడలోని స్వామి వివేకానంద విగ్రహం వద్ద యాత్రను ఎంపిపి సుదర్శన్‌రెడ్డితో పాటు ఉప్పల్ జిల్లా విశ్వహిందుప రిషత్, భజరంగ్‌దళ్ నాయకులు రమేశ్‌నాయుడు, చంద్రశేఖర్‌లతో కలిసి ప్రారంభించారు. ఇక్కడి నుంచి ఎదులాబాద్‌రోడ్డు ఘట్‌కేసర్ పట్టణం మీదుగా కొండాపూర్‌లోని కరసేవకుల స్థూపం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. దేశభక్తి, అమరవీరుల జీవితాలను స్ఫూర్తిగా తీసుకొని దేశం కోసం పనిచేయాలని, హిందూ ధర్మం, సంస్కృతిని పెంపొందించేందుకు, హిందూ రాష్ట్ర నిర్మాణ మహా యజ్ఞంలో అందరూ సమిధగా మారాలని కోరారు. బిజెపి, విహెచ్‌పి, భజరంగ్‌దళ్, ఆర్‌ఎస్‌ఎస్, బిజెవైఎం, హిందూవాహిణి నాయకులు, కార్యకర్తలు కాషాయం జెండాలు చేతబూని నినాదాలు చేస్తూ ఉత్సాహంగా బైక్ ర్యాలీ జరిపి కొండాపూర్‌లో కరసేవకుల స్థూపం వద్ద పూజలు చేసి అమ రులకు నివాళులు అర్పించారు. ఈసందర్భంగా యాత్ర ప్రముఖ్‌లు విచ్చేసి ప్రసంగించారు. రామోజీ, హనుమాన్, మహిపాల్‌రెడ్డి, రామతీర్థ, రవీందర్‌రెడ్డి, వీరేశ ం, శ్రీరాములు, రఘు, అరవింద్, మల్లేశ్, శశికాంత్‌రెడ్డి, మధుసూధన్, శరత్ తదితరులు పాల్గొన్నారు.


చందుపట్లగూడ వివేకానంద విగ్రహం వద్ద శౌర్యజాగరణ యాత్రను ప్రారంభిస్తున్న ఎంపిపి సుదర్శణ్‌రెడ్డి, రమేశ్‌నాయుడు


నాగారం మున్సిపాలిటీ రాంపల్లి గ్రామంలో మాట్లాడుతున్న మంత్రి మల్లారెడ్డి


మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మాజీ అధ్యక్షులు తదితరులు



చాకలిధనిగుట్ట తండా గ్రామపంచాయతీ

## చరిత్రలో సువర్ణాధ్యాయంగా తాటిగడ్డ తండా

### ఆనాడు మాజీ ప్రధాని ఇందిర,మొన్న కెసిఆర్,నేడు కెటిఆర్

**నందిగామ అక్టోబర్8,ప్రభాతవార్త :** సంచలనాత్మక వార్తలకు ప్రసిద్ధి గాంచిన చాకలిధనిగుట్ట తండా చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించ దగిన రోజులుగా పరిగణించాలి.స్వాతంత్ర అనంతరం నిరుపేద మారుమూల గ్రామాల్లో ఊరికి దూరంగా చెట్టు చెమ్మల్లో కొండ గుట్ట లో అరకొర వసతులతో దుర్భర జీవితాలు అనుభవిస్తున్న గిరిజనుల కోసం ఉమ్మడి మహబూబ్‌నగర్,రంగారెడ్డి జిల్లాలోని నందిగామ మండ లంలోని చాకలిధనిగుట్ట తండా గ్రామపంచాయతీ పరిధిలోని తాటిగడ్డ తండాకు సుమారు 65 ఏళ్ల క్రితం అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ ప్రత్యేక హెలిక్యాప్టర్‌లో వచ్చి ఎస్సీ,ఎస్టీలకు 32 ఎకరాలు, తండావాసులకు ఇళ్ల కోసం రెండెకరాలు ఇచ్చారు.ఇది గిరిజన జీవితాల్లో వెలుగులు నింపింది.ఆసరా ఫింఛన్ల ప్రారంభోత్స వానికి తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ తాటిగడ్డ తండాకు వచ్చి వెళ్లారు.ఇదిలా ఉంటే 2023 అక్టోబర్ 5వ తేదిన సిఎం తనయుడు మున్సిపల్ మంత్రి కెటిఆర్ గ్రామపంచాయతీ ప్రారంభోత్సవం చేసి వెళ్లారు. ముఖ్యనేతల,మహానీయుల రాకతో ఈ తండా చరిత్ర పుటలో నిలిచింది.

## వ్యవసాయ కూలీ నంబర్‌వన్

### పదవి సర్పంచ్.. ప్రవృత్తి వ్యవసాయం



వ్యవసాయ పొలంలో టమాట చేనులో కూలీలతో కలిసి కలుపు తీస్తున్న సర్పంచ్ పాండు రంగారెడ్డి

**నందిగామ అక్టోబర్ 8,ప్రభాతవార్త :** సంచలనాత్మక రాజకీయాలకు తెరలేపడంలో ఆపర చాణక్యునిగా పేరొందిన మేకగూడ యువ సర్పంచ్ పాండురంగారెడ్డి తన వ్యవసాయ పొలంలో వినూత్న రీతిలో వ్యవసాయ కూలిగా అవతారమెత్తారు.తన ఊరికోసం, నమ్ముకున్న ప్రజల మేలు కోసం దండయాత్ర చేసి సమస్యల పరిష్కరంలో పట్టువీడని విక్రమార్కుడిలా ముద్రవేసుకున్నారు.సర్పంచ్‌గా ప్రజలకు సేవలందిస్తూనే తీరక సమయంలో తన వ్యవసాయ పొలంలో కూలీలతో పాటు పనులు చేయడం అలావటంటాడు.ఉదయం వేళలో గ్రామపంచాయతీలో జరిగే ముఖ్య కార్యక్రమంలో పాల్గొన్నడం, అప్పుడప్పుడు తన పార్టీ కార్యక్రమాల్లో ఆరు గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరిస్తూ తమ అభ్యర్థి వీర్లపల్లి శంకర్ గెలుపుకోసం ప్రచారం చేస్తున్నారు.తెలంగాణ రాష్ట్ర సాధనలో అలుపెరుగని పోరాటం చేసి రాష్ట్రం సిద్ధించేదాక సకల జనుల సమ్మె సాగరహారం ,మిలీనియం మార్చ్ వంటి ఉద్యమాల్లో కొదమ సింహాలా పని చేసి షాద్‌నగర్ నియోజకవర్గంలో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును తెచ్చుకున్నారు.పాండురంగారెడ్డి త్రిపాత్రాచినయాన్ని చూసినవారంతా ఆ సర్పంచ్ రూటే సపరేటని చెప్పుకుంటారు.

## ఆడపడుచుల ఆత్మగౌరవానికి ప్రతీక బతుకమ్మ

### -కొత్త గ్రామపంచాయతీలో చీరలు పంపిణీ చేసిన సర్పంచ్



మహిళలకు చీరలు పంపిణీ చేసిన సర్పంచ్ జెట్టావత్ రాజు నాయక్

**నందిగామ అక్టోబర్8,ప్రభాతవార్త :** ఆడబిడ్డల ఆత్మగౌరవానికి ప్రతీక బతుకమ్మ పండుగ అని,ఈ పండుగకు కానుకగా సిఎం కెసిఆర్ చీరలు అందిస్తున్నారని చాకలిధనిగుట్ట తండా సర్పంచ్ జెట్టావత్ రాజు నాయక్ అన్నారు.ఆదివారం నందిగామ మండలం చాకలిధనిగుట్ట తండా నూతన గ్రామపంచాయతీలో గిరిజన మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు.ప్రతి సంవత్సరం తెలంగాణ ప్రభుత్వం బతుకమ్మ పండుగను పురస్కరించుకొని నిరుపేద ఆడబిడ్డలకు చీరలు పంపిణీ చేస్తుందని తెలిపారు.చీర విలువ చూడకుండా ఇచ్చిన కానుకను అందుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి ముడావత్ మంజుల,బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జెట్టావత్ రాందాసు,బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు పాత్లవత్ కిషన్,వార్డు సభ్యురాలు జెట్టావత్ జెమిని తుల్చా నాయక్,గ్రామస్థులు ,తదితరులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారంటీ పథకాలపై విస్తృత ప్రచారం



చాకలిధనిగుట్ట తండాలోప్రచారంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

**నందిగామ అక్టోబర్8,ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ గ్యారంటీ పథకాలను ప్రజల్లోకి తీసికెళ్లే కార్యక్రమంలో భాగంగా ఎఐసిసి అధినేత్రి సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను రంగాపూర్ కాంగ్రెస్ గ్రామకమిటీ అధ్యక్షుడు ఆకుల జ్ఞానేశ్వర్ ఆధ్వర్యంలో ఇంటింటికి గడపగడపకు తిరిగి ప్రచారం చేశారు.నిరంతరం ప్రజలకు సేవలదిస్తూ అందరికి అందుబాటులో ఉండే జనహృదయ నాయకుడు వీర్లపల్లి శంకర్‌ను భారీ మెజార్టీతో గెలుపించుకుందామన్నారు. మేసపూరిత హామీలిస్తూ మరోసారి మోసం చేయడానికి వస్తున్న బీఆర్ఎస్ బిజెపి పార్టీలను పాతిరేయాలని పిలుపునిచ్చారు.ఈ ప్రచారంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నవాబ్‌పేట రవీందర్ గౌడ్, సింగిల్ విండో డైరెక్టర్ రూప్‌సింగ్,మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పాత్లవత్ శ్రీను నాయక్,రాధకృష్ణ,కిషన్ ఉన్నారు.

### నిధులు మంజూరు పట్ల హర్షం

**జిల్లెడు చౌదరిగూడ, అక్టోబర్ 8,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఆయా గ్రామాలకు బీటి రోడ్లు మంజూరు చేయడం పట్ల మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు బాబురావు ఆదివారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. మండలంలోని పెద్ద ఎల్కిచర్ల నుంచి ముజాహిద్‌పూర్ 3.5కిలోమీటర్ల బీటి రోడ్డుకు 3కోట్ల 85లక్షలు, పంచాయితీ రాజ్ రోడ్డు నుంచి జమ్లనాయక్ తాండ వరకు కిలోమీటర్ బీటి రోడ్డు ఏర్పాటుకు కోటి 20లక్షలు మంజూరు అయినట్లు ఆయన తెలిపారు. బీటి రోడ్ల ఏర్పాటుకు కృషి చేసిన ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌కు మండల ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



ఇడబ్ల్యుఎస్‌కాలనీలో మహిళలకు బతుకమ్మ చీరెలు పంపిణీ చేస్తున్న మున్సిపల్ వైస్‌చైర్మన్ మాధవరెడ్డి, కౌన్సిలర్ శశికళ దేవేందర్

## మహిళల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వ పథకాలు

**ఘట్‌కేసర్, అక్టోబర్ 8, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ ఇడబ్ల్యుఎస్‌కాలనీలో మహిళలకు బతుకమ్మ చీరెలను పంపిణీ చేశారు. స్వామి వివేకానంద కమ్యూనిటీ హాలు ఆవరణలో ఏర్పాటు చేసిన కార్య క్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి చేతుల మీదుగా చీరెలను అందజేశారు. ప్రభుత్వం ప్రతి బతుకమ్మ పండుగ సందర్భంగా ఆడపడచులకు బతుకమ్మ చీరలను అందిస్తుందని ఆయన పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలకు ఎంతోమేలు జరుగుతుందని వచ్చే ఎన్నికల్లో తిరిగి ప్రజలు ఓట్లు వేసి అధికారంలోకి తీసుకువస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్ బర్ల శశికళ, మాజా వార్డుసభ్యులు బర్ల దేవేందర్, అబ్బగోని మీనాఆనంద్‌గౌడ్, సల్లూరి నర్సింగ్‌రావు, నాయకులు హరిశంకర్, విజయ్, రాందాస్, నజీర్, లక్ష్మయ్య, సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎన్ఆర్‌జిఐలో స్మార్ట్ ఇండియా హ్యాకథాన్

**ఘట్‌కేసర్, అక్టోబర్ 8, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడలోని నల్ల నర్సింహ్మారెడ్డి కళాశాలలో స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ 2023 కార్యక్రమం నిర్వహించారు. సీఎస్ఈ, ఈసీఈ విభాగాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి బిట్స్ పిలానీ ప్రొఫెసర్ డాక్టర్ జి.పార్థసారధి, ఐబీఎం ప్రొఫెసర్ చావలి శ్రీకాంత్‌లు ముఖ్యఅతిధిగా విచ్చేసి హ్యాకథాన్‌ను ప్రారంభించి మాట్లాడారు. ఈసందర్భంగా 45 హ్యాకథాన్ బృందాలు పాల్గొన్నాయని ప్రోగ్రామ్ ఇంచార్జ్-సీఎస్ఈ విభాగాధిపతి డాక్టర్ కె.రామేశ్వరీ పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో కళాశాల డైరక్టర్ సివి.క్రిష్ణారెడ్డి, టీపీఓ శ్రీకాంత్, పలు విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులు వినూత్న పరిశోధనలు చేయాలి

**ఘట్‌కేసర్, అక్టోబర్ 8, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లోని అనురాగ్ విశ్వవిద్యాలయంలో కృత్రిమ విభాగం 'మీస్వంత జనరేటర్ ఏఐ మోడల్ నిర్మించుట ఎలా' అనే అంశంపై వెబినార్‌ను నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఢిల్లీ ఐఐటీ ఏఐ నిపుణలు త్రివిక్రమ్ విచ్చేసి ప్రసంగించారు. విద్యార్థులకు జనరేటర్ ఏఐ మోడల్‌ను ఎలా నిర్మించాలనే దానిపై అవగాహన కల్పించారు. పలు విభాగాల నుంచి అధ్యాపకులు, విద్యార్థులు హాజరై పలు అంశాలపై సందేహాలను నివృత్తి చేసుకున్నారు. కృత్రిమ విభాగాధిపతి డాక్టర్ మల్లికార్జున్‌రెడ్డి, వెబినార్ సంచాలకులు సరళలు ఎన్ఎక్స్‌టి వేవ్, ఐఎస్‌టిఈ అనుసంధానంతో కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు.

## కాంగ్రెస్‌లో చేరిన పలువురు నాయకులు



కాంగ్రెస్‌లో చేరిన నాయకులు

**మాడ్గుల,అక్టోబర్ 8,ప్రభాతవార్త:** మాడ్గుల మండల కేంద్రానికి చెందిన పలువురు బిఆర్ఎస్ ముఖ్యనాయకులు ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు.హైదరాబాద్‌లోని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారయణరెడ్డి నివాసంలో బిఆర్ఎస్ నాయకుల 150 మందికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు ఎమ్మెల్సీ కసిరెడ్డి నారయణరెడ్డి.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాడ్గుల ప్రజాపతినిధులు తనకు అండగా కాంగ్రెస్ పార్టీలో చేరడం సంతోషకరమన్నారు.కల్వకుర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అవలంభిస్తున్న ప్రజా విధానాలకు వ్యతిరేకంగా ఉండడంతోనే బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసినట్లు మాడ్గుల ఉపసర్పంచ్ మిద్దరాములు వార్డు సభ్యులు తిర్పతయ్యలు అన్నారు.పార్టీలో చేరినవారిలో అన్నేపాక యాదయ్య, జక్కుల మల్లేష్‌యాదవ్,కంచర్ల గిరి,పర్వతాలు యాదవ్,శ్రీను, కుమార్, మల్లేష్,జంగయ్యగ,మహేష్,నర్సింహ,పరమేష్,యాదయ్య,పెద్దయ్య,దశరథం,సురేష్ ,రాజు,చిరంజీవి తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో మాడ్గుల జడ్పీటీసీ సభ్యులు గౌరవరం ప్రభాకర్‌రెడ్డి పాల్గోన్నారు.

## యువజన సంఘాలకు క్రీడా సామాగ్రి పంపిణీ




యువజన సంఘాల ప్రతినిధులకు క్రీడా సామాగ్రి పంపిణీ చేస్తున్న కౌన్సిలర్

**ఘట్‌కేసర్‌రూరల్, అక్టోబర్ 8, ప్రభాత వార్త:** సీఎం కేసీఆర్ యువతకు ప్రొత్సహం అందిచేందుకు ముమ్మరంగా క్రీడా పరికరాలు అందజేస్తుందని కౌన్సిల ర్ చింతల రాజశేఖర్ అన్నారు. పోచారం మున్సిపల్ పరిధిలోని 3 వ వార్డులో స్థానిక కౌన్సిలర్ చింతల రాజశేఖర్ యువతకు ఆదివారం క్రీడా పరికరాలు పంపిణీ చేశారు. పలు యువజన సంఘాలకు కౌన్సిలర్ క్రికెట్టు కిట్టుతో పాటు ఇతరత్రా క్రీడా సామాగ్రిని అందజేశారు. యువత క్రీడల్లో రాణించేందుకు కృషి చేయాలని అన్నారు.

## అవుశాపూర్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడిగా వామన్‌రెడ్డి



అవుశాపూర్ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా నియమితులైన వామన్ రెడ్డికి శాలువా కప్పి సత్కరించిన కార్యకర్తలు

**ఘట్‌కేసర్ రూరల్, అక్టోబర్, ప్రభాత వార్త:** అవుశాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా కవాడీ వామన్ రెడ్డిని ఎన్నుకున్నట్లు ఆపార్టీ గ్రామ నాయకులు ఆది వారం నాడొక ప్రకటనలో తెలిపారు. ఘట్‌కేసర్ మండలం అవుశాపూర్ గ్రామంలోని కాంగ్రెస్ కార్యకర్తలు ఆదివారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పార్టీ నూతన అధ్యక్షుడిగా కవాడీ వామన్‌రెడ్డిని ఎన్నుకున్నట్లు ఆ పార్టీ నాయకులు ఒక ప్రకటనలో తెలిపారు. మేడ్చల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కొరకు కృషి చేస్తామని ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు వామన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి కవాడీ మాధవరెడ్డి, పార్టీ మాజీ ఎంపీటీసీ రమేశ్, పార్టీ సీనియర్ నాయకులు సందీప్ రెడ్డి, అమరేందర్ రెడ్డి, సుధాకర్‌రెడ్డి, జగదీశ్, ఉపాధ్యక్షులు నరేశ్, యూత్ ప్రెసిడెంటు కృష్ణ, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు నరసింహ, మాజీ గ్రామశాఖ అధ్యక్షుడు మేడబోయిన జంగయ్య ముదిరాజ్, మైనార్టీ ప్రెసిడెంటు బడే సాబ్, నాయకులు భాను గౌడ్, సాయి గౌడ్, నరేశ్ గౌడ్, సుధాకర్ ముదిరాజ్, షానూర్ తదితరులు పాల్గొన్నారు.

**వామన్ రెడ్డికి పార్టీ అధిష్టానం ఆమోదం లేదు : కాంగ్రెస్ మండల అధ్యక్ష, ఉపాధ్యక్షులు**

కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా షేక్ సలీం ఖాన్ ఉండగా కొత్తగా కొంత మందితో గ్రూపు తయారు చేసి వామన్‌రెడ్డి అధ్యక్షుడిగా ప్రకటించుకోవడం పార్టీ కార్యకలాపాలకు వ్యతిరేకమైన చర్యయని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు పార్టీ మం డల అధ్యక్షుడు రాజేశ్, ఉపాధ్యక్షుడు కంచర్ల వెంకట్‌రెడ్డి తెలిపారు. ఈ విషయమై జిల్లా అధిష్టానానికి ఫిర్యాదు చేస్తామని అన్నారు. గ్రామంలో మైనారిటీలకు ప్రాధాన్యత ఇచ్చేందుకు గతంలోనే షేక్ సలీంఖాన్‌ను అధ్యక్షుడిగా నియమించి పార్టీ బలోపేతం కొరకు కార్యక్రమాలు కొనసాగిస్తుండగా కొంత మందిని దావాత్ (విందు భోజనం) పేరిట పిలిచి తనకు తానే అధ్యక్షుడిగా ప్రకటించుకోవడం సరిఅయినది కాదని అన్నారు.ఈవిషయమై అధిష్టానం దృష్టిఇకి తీసుకువెళ్లి క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని అన్నారు.

## అయ్యవారిగూడలో బిఆర్ఎస్‌లో చేరికలు

**యాచారం, అక్టోబర్ 8 ప్రభాతవార్త :** యాచారం మండల పరిధిలోని అయ్యవారిగూడ గ్రామానికి చెందిన కా ంగ్రెస్ పార్టీ నాయకులు, వార్డు సభ్యులు పసులాది విజయేందర్‌రెడ్డి, టిడిపికి చెందిన వార్డు సభ్యులు గౌర పర్వతాలు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున ఆదివారం ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన వారికి గులాబి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే రోజుల్లో గ్రామపంచాయితీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. గ్రామం నుండి ఎమ్మెల్యే కిషన్‌రెడ్డికి అత్యధిక మెజార్టీ అందించేందుకు కృషి చేస్తామని పలువురు గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి అండగా బిఎన్ఆర్ ట్రస్టు



మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న శేఖర్‌రెడ్డి

**యాచారం, అక్టోబర్ 8 ప్రభాతవార్త :** యాచారం మండల పరిధిలోని నందివనపర్తి గ్రామానికి చెందిన జెనిగే బాలయ్య అనారోగ్యంతో ఆదివారం మృతి చెందారు. స్థానికుల ద్వారా విషయాన్ని తెలుసుకున్న బిఎన్ఆర్ ట్రస్టు చైర్మన్ శేఖర్‌రెడ్డి మృతుని కుటుంబానికి విచ్చేసి బాలయ్య మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అదే విధంగా భాదిత కుటుంబానికి అండగా నిలిచి అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం తన వంతుగా రూ.10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. నిరుపేద కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా నిలవడంలో బిఎన్ఆర్ ట్రస్టు ముందుంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుడు కొంగళ్ల జోగిరెడ్డి, వార్డు సభ్యులు ఒరుగంటి రాధిక శేఖర్, బండి ఉమారాణి అలెగ్జాండర్, గ్రామస్తులు ముచ్చర్ల జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం



ప్రధాని మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న దృశ్యం

**యాచారం, అక్టోబర్ 8 ప్రభాతవార్త :** యాచారం మండల బిజెపి అధ్యక్షుడు తాండ్ర రవీందర్ ఆధ్వర్యంలో ఆదివారం తెలంగాణకు పసుపు బోర్డు, గిరిజన యూనివర్సిటీ, కృష్ణ ట్రిబ్యునల్‌కు కృష్ణా నదీ జలాలు తొందరగా రెండు రాష్ట్రాలకు వారి వారి వాటాల ప్రకారం ఇవ్వాలని సూచించడం పట్ల ప్రధాని మోదీ చిత్రపటానికి ఆదివారం మండల కేంద్రంలో క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు గోగికర్ రమేష్, బిజెవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పుప్పాల శాంతికుమార్, బిజెపి సీనియర్ నాయకులు ఎలిమినేటి శ్రీనివాస్‌రెడ్డి, బొడ్డు భాష, తడకమళ్ల వేణు, ప్రధాన కార్యదర్శి నడికుడి కృష్ణ, ఉపాధ్యక్షులు పత్తి రాజు, విష్ణురెడ్డి, గౌర లక్ష్మణ్, ఎస్టీ మోర్చా మండల అధ్యక్షులు సపావత్ గణేష్‌నాయక్, ఎసీ ్స మోర్చా మండల అధ్యక్షులు గడ్డం దయాకర్, బిజెవైఎం కార్యదర్శి జన్నే శివ, జపాల శ్రీనివాస్, రమావత్ సుధాకర్ పాల్గొన్నారు.

## ఉపాధి హామీ చట్ట రక్షణ కోసం జరిగే ధర్నాను జయప్రదం చేయాలి



మండల కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న వ్యకాస నాయకులు

**యాచారం, అక్టోబర్ 8 ప్రభాతవార్త :** ఉపాధి హామీ చట్ట రక్షణ కోసం ఈ నెల 11న ఎంపిడివో కార్యాలయం ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కందుకూరి జగన్, అధ్యక్షులు పి. అంజయ్యలు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేసే కుట్ర చేస్తున్నారన్నారు. బడ్జెట్‌లో భారీగా నిధులు తగ్గించి ఉపాధి హామీ చట్టంలో అనేక మార్పులు తెచ్చి పేదలకు దూరం చేస్తుందన్నారు. పని చేసిన కూలీలకు సకాలంలో డబ్బులు రాకపోవడంతో ఉపాధి కూలీలు ఇతర పనులకు వెళ్లాల్సిన దుస్థితి నెలకొందన్నారు. ఉపాధి హామీ చట్ట రక్షణ కోసం అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ఆలిండియా కమిటీ పిలుపు మేరకు ఈ నెల 11న యాచారం మండల పరిషత్ కార్యాలయం ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలన్నారు. సిహెచ్. పుష్ప అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జంగయ్య, బెల్లి ఇందిరమ్మ, ఎం. రాములు, జంగయ్య, శివ, సురేష్, సత్తనారి, గోపాల్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం మండల నూతన అధ్యక్షుడిగా తమ్మలోనిగూడ గ్రామానికి చెందిన కలకొండ జంగయ్యను మండల కమిటీ సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## నల్లవెల్లిలో సర్పంచ్ దేరంగుల రాజు ఆధ్వర్యంలో బిజెపిలో చేరికలు



సర్పంచ్ దేరంగుల రాజు ఆధ్వర్యంలో బిజెపిలో చేరికల దృశ్యం

**యాచారం, అక్టోబర్ 8 ప్రభాతవార్త :** యాచారం మండల పరిధిలోని నల్లవెల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ దేరంగుల రాజు ఆధ్వర్యంలో చేపడుతున్న పలు అభివృద్ధి పనులకు ఆకర్షితులై నల్లవెల్లి, నల్లవెల్లి తండాలకు చెందిన పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు ఆదివారం పెద్ద ఎత్తున బిజెపిలో చేరారు. సర్పంచ్ దేరంగుల రాజు పార్టీలో చేరిన వారికి కాషాయ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. జిల్లా జంగయ్య, ఏర్పుల శేఖర్, కంబాలపల్లి నర్సింహ, జిల్లా వెంకటయ్య, రోశయ్య, పెరుమాండ్ల రాములు, ఏర్పుల కృష్ణయ్య, రవీందర్, బుగ్గయ్య, ఆలం పల్లి వెంకటయ్య, గిరి, కృష్ణ ఉన్నారు.

## ఇచ్చిన హామీని నిలుపుకున్న ఎమ్మెల్యే

**యాచారం, అక్టోబర్ 8 ప్రభాతవార్త :** యాచారం మండల పరిధిలోని తక్కల్లపల్లి గ్రామంలో నీటి ఎద్దడి నెలకొన్న నేపథ్యంలో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో గ్రామ అవసరాల దృష్ట్యా నీటి ఎద్దడి నివారణ పనుల కోసం రూ. 5 లక్షల నిధులను మంజూరు చేశారు. ఈ క్రమంలో ఆదివారం నీటి ఎద్దడి నివారణ కోసం మంచి నీటి పైపులైన్ నిర్మాణ పనులను గ్రామసర్పంచ్ కంబాలపల్లి సంతోష రమేష్, ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ తలారి మల్లేష్, వార్డు సభ్యులు కొంరెడ్డి, భారతమ్మ, పడకంటి యాదమ్మ, కంబాలపల్లి పుల్లమ్మ, రాఘవేందర్, టి. సత్యనారాయణ, దశరథ, కాలనీవాసులు కె. బసవయ్య, తిరుమలరెడ్డి, ఎస్. కృష్ణయ్య, సబితా, వెంకటయ్య, టి. నందిని, రాములు, వెంకటయ్య, రమేష్, నందిని, వెంకటయ్య, పి. సంతోషలు పాల్గొన్నారు.



పైప్‌లైన్ నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న దృశ్యం

## రంగాపూర్ టూ పెంజర్ల

### -రూ.2కోట్ల 15లక్షలు బిటి రోడ్డు మంజూరు

### -ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన సర్పంచ్

**నందిగామ అక్టోబర్8,ప్రభాతవార్త :** నందిగామ మండలం రంగాపూర్ గ్రామం నుండి పెంజర్ల గ్రామానికి రూ.2 కోట్ల 15 లక్షలతో బిటి రోడ్డును మంజూరు చేసిన ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్‌కు సర్పంచ్ ఎనుగొండ రమేష్ గౌడ్ ,ఉప సర్పంచ్ జింకల సుజాత చంద్రశేఖర్‌లు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.వర్షాకాలంలో ఈ రహదారిపై వెళ్లాలంటేనే ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని వెళ్లాల్సిన పరిస్థితి దాపురించిందని వాహనదారులు,రైతులు, ఆందోళన వ్యక్తం చేశారు.ఈ రహదారి దుస్థితిపై పలుమారు ప్రభాతవార్త ప్రత్యేక కథనలను ప్రచురించిన విషయంలో పాఠకులకు విధితమే.

## పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన



కుమ్మరిపల్లిలో నూతన గ్రామపంచాయతీ భవనకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

**ధారూర్ అక్టోబర్8,ప్రభాతవార్త :** ధారూర్ మండలంలోని పలు గ్రామాలలో 2.20 కోట్ల నిధులతో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ శంకుస్థాపన చేశారు.ఏబ్బనూరు 20 లక్షలతో సిసి రోడ్లు,చింతకుంటలో 15 లక్షలతో సిసి రోడ్లు, హరిదాసుపల్లిలో 11 లక్షలతో పిఎసిఎస్ నూతన భవనం,కుక్కిందాలో తొమ్మిది లక్షలతో అండర్ డ్రైనేజీ,నర్సాపూర్ గ్రామంలో 15 లక్షలతో సిసి రోడ్లు,గడ్డమీద గంగారం 17.50 సిసి రోడ్లు,ధారూర్ మండల కేంద్రంలో 5లక్షలతో ఈద్గా కాంపౌండ్ వాల్,అంపల్లి గ్రామంలో 20లక్షలతో నూతన పంచాయతీ భవనం,కుమార్‌పల్లిలో 20 లక్షలతో నూతన పంచాయతి భవనం,మైలారం గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవనం,తరిగోపుల గ్రామంలో 7.50 నూతన కమ్యూనిటీ హాల్,నాగ్‌సన్‌పల్లి గ్రామంలో 20లక్షలతో నూతన గ్రామపంచాయతీ భవనంలకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...గడిచిన 9 సంవత్సరాల్లో గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి,ప్రత్యేక గ్రామ పంచాయ తీలను ఏర్పాటు చేసిన ఏకైక సిఎం కెసిఆర్ అని అన్నారు. అనంతరం తరిగోపుల గ్రామంలో స్పోర్ట్స్ కిట్లను యువకులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సుజాత,మండల పార్టీ అధ్యక్షుడు రాజు నాయక్,మండల సీనయర్ నాయకుడు వేణు గోపాల్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ సంతోష్,ప్రధాన కార్యదర్శి రాజగుప్త,కావలి అంజయ్య ,హౌస్ పల్లి అంజయ్య ,మూవీస్ పలు గ్రామాల సర్పంచ్‌లు,పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన ఎస్ఐను కలిసిన నాయకులు



ఎస్సైని సన్మానిస్తున్న నాయకులు

**తలకొండపల్లి అక్టోబర్8,ప్రభాతవార్త :** తలకొండపల్లి పోలీస్ స్టేషన్‌కు నూతనంగా వచ్చిన ఎస్ఐ శ్రీను యాదవ్‌ను పలువురు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఎస్ఐను కలిసిన వారిలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కుమ్మరి శంకర్,మాజీ సర్పంచ్ శంకర్ నాయక్,మాజీ ఎంపిటిసి రవి, పార్టీ నాయకులు కుమ్మరి మల్లేష్,స్వామిగౌడ్,మద్దూరి మహేష్,శేఖర్,సాయిరాం,బాలకృష్ణ,మహేష్ గౌడ్ ఉన్నారు.

## చౌదర్‌పల్లిలో కెవిపిఎస్ వారోత్సవాలు



జెండాను ఆవిష్కరిస్తున్న దృశ్యం

**తలకొండపల్లి అక్టోబర్8,ప్రభాతవార్త :** కెవిపిఎస్ 25 సంవత్సరాల వారోత్సవాల్లో భాగంగా ఆదివారం తలకొండపల్లి మండల పరిధిలోని చౌదర్‌పల్లి గ్రామంలో కెవిపిఎస్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ కమిటీ సభ్యులు శ్రీనివాసులు జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథి జిల్లా ఉపాధ్యక్షుడు దుబ్బ చెన్నయ్య మాట్లాడుతూ...ఈ సంఘం ఏర్పడి 25 సంవత్సరాలు గడిచిన సందర్భంగా ఎన్నో పోరాటాలు చేసి దళిత హక్కులు సబ్‌ప్లాన్ చట్టం, స్మశాన వాటిక చట్టం 101 యూనిట్ల కరెంట్ దళితులకు ఇవ్వాలని చట్టాన్ని సాధించిందన్నారు.కెవిపిఎస్ సంఘం దళితులపై జరుగుతున్న దాడులపైన నిరంతరం పోరాటం చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నో పోరాటాలు ఉద్యమాలు చేసి ఈ రాష్ట్రంలో ప్రభుత్వ మొండి వైఖరికి వ్యతిరేకంగా ఎన్నో పోరాటాలు చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ కెవిపిఎస్ నాయకులు అనిల్,శ్రీశైలం ,తదితరులు పాల్గొన్నారు.

### గొల్ల కురుమ సంఘాలకు స్థలం కేటాయించాలి

**కందుకూరు, అక్టోబర్ 8, ప్రభాతవార్త:** దన్నారంలో గల ప్రభుత్వ భూమిని కురుమ, గొల్ల సంఘాలకుకేటాయించాలని కోరుతు సర్పంచ్ శ్రీదేవి శేఖర్‌రెడ్డి అద్వర్యంలో కురుమ గొల్లలు గ్రామస్తులు మంత్రి సబితారెడ్డిని కలిసి వినతి పత్రం అందించారు. గ్రామ పరిదిలోని సర్వేనంబర్ 34,35 లో 6 ఎకరాల ప్రభుత్వ భూమి ఉన్నదన్నారు. ఇట్టి భూమిని తమకు కేటాయించాలని వారు మంత్రిని కోరారు. ఈ విషయమై మంత్రి సానుకూలంగా స్పందించారని సర్పంచ్ తెలిపారు.

**PUBLIC NOTICE**

The General Public are hereby informed that my client **SRI B.PRAKASH** had lost his Original Irrevocable General Power of Attorney, Dated **01.07.2013** bearing Document **No. 2603/2014** in respect of Open Plot Nos.339 & 340, admeasuring 533.32 sq.yds or 445.85 sq.mts (each Plot area 266.66 sq.yds) in Sy.Nos.559, 563, 564 & 565, situated at Jaipuri Colony, Ghatkesar Village and Mandal, the then Ranga Reddy District and now Medchal-Malkajgiri District which was executed by his Principal **SRI M.S.CHANDRA SEKHAR RAO** when he was Lost Document by travelling Near Ghatkesar registration office. If any person or persons finds the said Original Irrevocable General Power of Attorney, Dated **01.07.2013** bearing Document **No. 2603/2014** the same may be handed over to the undersigned as a law abiding citizen. Further, the above said original document shall not be abused or misused or otherwise utilized by unauthorized person. If any unauthorized person makes misuse of it, the same shall not bind my client. Hence, this public notice.

**Sd/- K.L.N.REDDY**
**M.MURALIDHAR**
Advocates,
H.No.11-13-23, Road
No.1, Alkapuri Colony,
R.K.Puram,
Ranga Reddy District-79.
**Phone:9848679558**

